సాక్షి
పశ్చిమగోదావరి

గురువారం । 12 । మార్చి । 2026

అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు

బుట్టాయగూడెం: అడవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రేంజ్ అధికారి భాను ప్రకాష్ తెలిపారు. పీఆర్‌గూడెం బీట్‌లో ఫారెస్ట్ అధికారుల బృందం పర్యటించింది.

ఆంజనేయునికి కలశోత్సవం

కొయ్యలగూడెం: గవరవరం (వెంకయ్య పాలెం)లో అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా కలశోత్సవాన్ని నిర్వహించారు. 54 కలశాలతో మహిళలు ఊరేగారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ గురువారం సాయంత్రం	సహర్ శుక్రవారం ఉదయం
భీమవరం	6.17	4.53
తాడేపల్లిగూడెం	6.19	4.52
నరసాపురం	6.19	4.52
పెనుగొండ	6.21	4.52

జన సంక్షేమమే అజెండా

ఆనారోగ్యం వచ్చిందంటే ఆరోగ్యశ్రీ ఉందన్న ధైర్యం... పిల్లల చదువులకు అమ్మఒడి, విద్య, వసతి దీవెనలు ఉన్నాయన్న ధీమా. అక్కచెల్లెమ్మలకు ఆసరాగా, అగ్రవర్ణాల పేద మహిళలకు నేస్తంగా, సాగులో రైతుకు, వేట విరామంలో మత్స్యకారులకు భరోసాగా, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచింది వైఎస్సార్‌సీపీ.. కులమత వర్గాలు, రాజకీయాలు చూడకుండా సంక్షేమ లబ్ధిని వారి చెంతకు చేర్చింది. నేడు వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అంతటా వేడుకల నిర్వహణకు పార్టీ శ్రేణులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నాయి.

- సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో గడప చెంతకు చేరిన సంక్షేమ లబ్ధి
- ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్‌తో పేదల వైద్యానికి పెద్దపీట
- నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ
- నవరత్నాలతో పేదల ఉన్నతికి బాటలు
- నేడు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం
- జిల్లా అంతటా వేడుకలకు పార్టీ శ్రేణులు సన్నాహాలు



నేడు ఆవిర్భావ దినోత్సవం

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను గురువారం జిల్లావ్యాప్తంగా పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం పార్టీ కార్యాలయాల వద్ద పార్టీ జెండా ఆవిష్కరణలు, కేక్ కటింగ్‌లు చేసి సేవా కార్యక్రమాలు చేయనున్నారు.

సాక్షి, భీమవరం : పేదల గుండెచప్పుడుగా, జన సంక్షేమమే అజెండాగా జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2011 మార్చి 12న వైఎస్సార్‌సీపీని స్థాపించారు. 2019 మే 30న సీఎంగా ఆయన బాధ్యతలు చేపట్టిన మరుక్షణం నుంచే నవరత్నాల అమలుకు అడుగులు వేశారు. ఐదేళ్ల ప్రగతిని పరవళ్లు తొక్కించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు తెచ్చి సంక్షేమ పథకాలను పేదల చెంతకు చేర్చారు. పింఛన్ కోసం వృద్ధుల పడిగాపులకు చెక్ పెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదల కోసం వైఎస్సార్ పెన్షన్ కానుక, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత. కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, టైలర్లు, రజకులు, నాయిబ్రాహ్మణుల కోసం జగనన్న చేదోడు, డ్రైవర్ల కోసం వాహనమిత్ర, మత్స్యకారులకు మత్స్యకార భరోసా, చేనేత కార్మికుల కోసం నేతన్న నేస్తం తదితర ఎన్నో సంక్షేమ పథకాలను అందించారు. డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో ఉమ్మడి జిల్లాలోని పేదలకు సుమారు రూ.2,500 కోట్ల లబ్ధి చేకూర్చారు.

- రైతుల కోసం ఉచిత పంటల బీమాను అమలుచేశారు. ఆర్‌బీకేల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరఫరా చేశారు. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా జిల్లాలోని రైతులకు రూ.796.49 కోట్ల సాయం అందించారు. జగనన్న సురక్ష శిబిరాల ద్వారా జిల్లాలోని లక్షల మందికి సర్వీస్ చార్జీ లేకుండానే కుల ధ్రువీకరణ, ఆదాయ, జనన, మరణ, మ్యారేజ్ రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.
- రూ. 369.13 కోట్లు నాడు నేడు నిధులతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు ధీటుగా అభివృద్ధి చేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. పేద విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేలా డిజిటల్ విద్యాబోధన చేపట్టింది. 8వ తరగతి విద్యార్థులకు రూ.30 వేలు విలువ చేసే ట్యాబ్‌లు అందజేసింది. జగనన్న అమ్మ ఒడి పథకం కింద 1,48,342 మంది తల్లులకు రూ.887.9 కోట్లు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనలుగా రూ.770 కోట్ల సాయం అందించింది.
- ఆరోగ్యశ్రీ ద్వారా ఐదేళ్లలో 2,05,785 మందికి రూ.436.32 కోట్ల విలువైన వైద్యసేవలతో పాటు 94,308 మందికి వైఎస్సార్ ఆరోగ్య ఆసరాగా రూ.53 కోట్ల సాయం అందజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంల ద్వారా స్పెషలిస్ట్ వైద్యులతో విలేజ్ క్లినిక్‌లు, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యశిబిరాలు ఏర్పాటుచేశారు. ఆరోగ్యశ్రీలో రూ.5 లక్షల వరకు ఉన్న వ్యయ పరిమితిని రూ. 25 లక్షలకు, 1,059గా ఉన్న చికిత్సల సంఖ్యను 3257కు పెంచారు.

ప్రగతికి పెద్దపీట

దాదాపు రూ.540 కోట్ల వ్యయంతో గ్రామాల్లో సచివాలయలు, ఆర్‌బీకేలు, హెల్త్ క్లినిక్‌లు, బల్క్ మిల్క్ యూనిట్లు, డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపట్టారు. పేదవర్గాల సొంతింటి కలను సాకారం చేస్తూ జిల్లాలోని సుమారు 76,069 మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. అప్పట్లోనే 30 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేశారు. ఆక్వారంగానికి ప్రోత్సహిస్తూ నరసాపురంలో రూ.332కోట్ల వ్యయంతో ఆక్వా వర్సిటీ మంజూరు చేశారు. పాలకొల్లు మండలం దగ్గులూరులో రూ. 475 కోట్ల వ్యయంతో 61 ఎకరాల విస్తీర్ణంలో మెడికల్ కళాశాల పనులు చేపట్టారు. పాలకొల్లులో రూ.13.50 కోట్ల వ్యయంతో 150 పడకల ఆసుపత్రి నిర్మాణం చేయగా, నరసాపురంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేశారు. భీమవరంలో రూ.40 కోట్ల వ్యయంతో 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు చేపట్టారు.

న్యూస్‌లీల్

పథకాల అమలులో ప్రథమం

సమావేశంలో కలెక్టర్ నాగరాణి

భీమవరం (ప్రకాశంచౌక్): సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన బుధవారం నుంచి రెండు రోజులపాటు నిర్వహిస్తున్న కలెక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొంటున్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించడంతో పాటు వివిధ జిల్లాల పనితీరుపై చర్చ జరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయ సేకరణ నిర్వహించగా పశ్చిమగోదావరి జిల్లా 74.1 శాతం సానుకూల అభిప్రాయం నమోదు చేసుకుని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకోవాలి

తాడేపల్లిగూడెం: విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఏపి నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.రమణరావు కోరారు. నిట్‌లో ఈ నెల 13,14 తేదీల్లో నిర్వహించనున్న ఉల్కాన్‌జీ 26 వేడుకల పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. సంస్థ కల్పిస్తున్న వనరులను సద్వినియోగం చేసుకొని , విద్యార్థులు బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉల్కాన్‌జీ వేడుకలు ఉపయోగపడతాయన్నారు. ఉల్కాన్.జీ పోస్టర్‌ను , వెబ్‌సైట్‌ను ఆయన ఆవిష్కరించారు. డీన్లు వి.సందీప్, ఎన్.జయరాం,హిమబిందు, రాజేశ్వర్‌రెడ్డి, , కర్టెన్ రైజర్‌లో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి.

కేవీకే సమన్వయకర్త బదిలీ

తాడేపల్లిగూడెం: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్తగా పనిచేస్తున్న డాక్టర్ పి.విజయలక్ష్మి బదిలీ అయ్యారు. ఉద్యాన కళాశాల ప్రొఫెసర్‌గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో డాక్టర్ కిరణ్‌కుమార్ సమన్వయకర్త బాధ్యతలు స్వీకరించనున్నారు.

థాంక్యూ జగనన్న

డాక్టర్ కావాలన్న నా కల నెరవేరుతోందంటే జగనన్న చలవే. రాష్ట్రవ్యాప్తంగా ఆయన తెచ్చిన మెడికల్ కళాశాలల్లో ఎంతోమంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఈరోజు వైద్య విద్యను అభ్యసించగలుగుతున్నారు. నాకు మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు వచ్చింది. రెండేళ్లు పూర్తిచేసుకుని థర్డ్ ఇయర్ చదువుతున్నాను. పేదలకు మంచి వైద్యాన్ని అందించాలన్నదే నా సంకల్పం.

– ఎన్. సాయిసింధూజ, వైద్యవిద్యార్థిని, కొంతేరు, యలమంచిలి మండలం

మా కుటుంబానికి ఎంతో మేలు జరిగింది

గీత కార్మికుడినైన నాకు రెండేళ్ల క్రితం ఆనారోగ్యం చేసినప్పుడు ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా గుండె ఆపరేషన్ చేశారు. నా కుమారుడు, కుమార్తె ఫీజు రీయింబర్స్‌మెంట్ సాయంతో చదువుకున్నారు. కుమారుడు ప్రస్తుతం లండన్‌లో ఎంఎస్ చేస్తుండగా, కుమార్తె చదువు పూర్తిచేసుకుని ఉద్యోగం చేస్తోంది. మా కుటుంబానికి జగన్ ప్రభుత్వం చేసిన మేలును మరువలేం.

– గుబ్బల శ్రీనివాస్, యర్రంశెట్టిపాలెం

రూ.10 లక్షల రుణమాఫీ

జగనన్న ప్రభుత్వ హయాంలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. మా గ్రూపు సభ్యులు తీసుకున్న రుణం ఆసరా పథకం కింద రూ.10 లక్షలు మాఫీ చేయడంతో ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష మేర లబ్ధి చేకూరింది. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని పథకాలు అమలుచేశారు.

– కె.దుర్గ, డ్వాక్రా సభ్యురాలు, మోగల్లు

వంట గ్యాస్‌కు కొరత లేదు

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో వంట గ్యాస్ సరఫరాపై సంబంధిత అధికారులు, గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలతో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో వంటగ్యాస్ సిలెండర్ల కొరత ఎక్కడా లేదని, ప్రజలు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గృహ వినియోగానికి అలాగే ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల అవసరాలకు సరిపడా వంటగ్యాస్ సిలెండర్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. గృహ వినియోగదారులకు డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్ల పంపిణీ ఎలాంటి అంతరాయం లేకుండా యథావిధిగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

జిల్లా సర్పంచుల ప్రతినిధిగా సుబ్బలక్ష్మి

ఉండి: మహిళా సాధికారితపై కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ప్రతినిధిగా ఉండి మండలం మహాదేవపట్నం కు చెందిన వనిమ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిపై మహిళలు మరింత ముందుకు సాగాలని కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

మాధవాయిపాలెం ఫెర్రీపై వివాదం

ఆందోళన చేస్తున్న దరఖాస్తుదారులు

నరసాపురం రూరల్: మాధవాయిపాలెం ఫెర్రీకి సంబంధించి దరఖాస్తుల తిరస్కరణపై వివాదం నెలకొంది. ఈనెల 12న ఫెర్రీ రేవు టోల్స్ వసూలుకు సంబంధించి వేలం ప్రక్రియ జరగాల్సి ఉంది. వేలం ప్రక్రియకు నలుగురు దరఖాస్తు చేసుకోగా అందులో ఇద్దరి దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో దరఖాస్తులు తిరస్కరించబడ్డ భూపతి కిరణ్, పప్పల బ్రహ్మాజీ బుధవారం సాయంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. అధికారులు ఇతర పాటదారులతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుని, తమ దరఖాస్తులను ఉద్దేశపూర్వకంగానే తిరస్కరించారని ఆరోపించారు. ఈ ఆందోళన రాత్రి వరకూ కొనసాగింది. ఎంపీడీవో కార్యాలయం చుట్టూ భారీగా జనం చేరడంతో అక్కడ ఉద్రిక్తతకు దారితీసింది. దీనిపై ఎంపీడీవో నాసరు రెడ్డిని వివరణ కోరగా వేలం పాటకు సంబంధించి నిబంధనల ప్రకారమే నడుచుకున్నట్లు చెప్పారు. వేలంకు నలుగురు దరఖాస్తు చేసుకున్నారని, రెండు దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయన్నారు.

బంగారం వ్యాపారిపై కేసు నమోదు

తణుకు అర్బన్: బంగారు వస్తువులు తయారు చేయించి ఇస్తానని మహిళలను మోసం చేసి వారి వద్ద బంగారం, నగదు తీసుకుని ఉడాయించిన బంగారం వ్యాపారిపై తణుకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. తణుకులోని శ్రీ సాయిదుర్గ గోల్డ్ కాస్టింగ్ వర్క్స్ పేరుతో పశ్చిమ బెంగాల్‌కు చెందిన శిసిర్ బేగ్ పలువురు మహిళల నుంచి భారీగా సొమ్ము వసూలు చేశారు. నాలుగు నెలలుగా వారిని తిప్పుకుంటూ చివరికి ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోవడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. తాడేపల్లిగూడెంనకు చెందిన దున్నా బేబి, పైడిపర్రుకు చెందిన తానేటి మధుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు తణుకు పట్టణ ఎస్సై కె.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత(లు): శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి, డి.నెం.17-5-29, నరహరిశెట్టి వారి వీధి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. వేరొక చిరునామా: శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి, డి.నెం.7-7-24/7, శ్రీ సాయి నిలయం, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.సి-1, కమ్మదవల్లి రోడ్డు, నరసయ్య అగ్రహారం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. వేరొక చిరునామా: శ్రీ గంజి రామకృష్ణ, ప్రొప్రయిటర్ : పవన్ పుత్ర ప్లాస్టిక్స్, డి.నెం. 17-3-3, గన్నాబత్తుల వారి వీధి, సోనోవిజన్ షోరూమ్ ఎదురుగా, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534201. డిమాండ్ నోటీసు తేది: 03-05-2024

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.02.05.2024 నాటికి రూ.25,77,648/- + తేది.03.05.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.(మునుపటి జమలు మినహాయించిన తరువాత).

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.06-03-2026 నాటికి రూ.32,42,618/- + తేది.07.03.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం, గుణపూడి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిష్టరు కాబడిన తేది.04.03.2020 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1127/2020 ప్రకారం శ్రీ గంజి రామకృష్ణ, తండ్రి : శ్రీ గంజి లక్ష్మీ నారాయణ మూర్తి గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఆస్తి షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, గుణపూడి ఎస్.ఆర్.ఓ, భీమవరం మున్సిపల్ ఏరియా, గుణపూడి గ్రామం వద్ద డి.నెం.7-7-24/7, ఆర్.ఎస్.నెం.301/1 లోని ఎ.3.27 సెంట్లు మొత్తంలో ఎ.1.73 సెంట్లులో దక్షిణం వైపున ఎ.0-86.1/2 చ॥గ॥లు మొత్తంలో ఎ.0-13.6/10 సెంట్లు మొత్తంలో 0-06.1/2 సెంట్లు లేదా 314.60 చ॥గ॥లలోని 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు. హద్దులు: తూర్పు : అల్లూరి సత్యనారాయణ రాజు గారి స్థలం, దక్షిణం : కె.వి. సత్యనారాయణ రాజు గారి గోడ, పడమర: 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, ఉత్తరం : ఎలిశెట్టి జానకి రామారావు గారి గోడ.

ఫ్లాట్ షెడ్యూలు: "శ్రీ సాయి నిలయం" అను పేరు గల బహుళ అంతస్తుల గ్రూప్ హౌస్ లోని రెండవ అంతస్తు నందు 1150 చ॥అ॥లు (కామన్ ఏరియా, కార్ మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియా మరియు కామన్ ఎమెనిటీస్‌తో సహా) ప్లింత్ ఏరియాతో గల రెండు బెడ్ రూమ్‌ల ఫ్లాట్ నెం.సి-1. హద్దులు: తూర్పు : కామన్ కారిడార్ మరియు మెట్లు, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై (రోడ్డు), ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.21,60,000/- ధరావత్తు : రూ.2,16,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 ఋణగ్రహీత(లు): శ్రీ వరదా అర్జునరావు, తండ్రి : శ్రీ వరదా నాగేశ్వరరావు, డి.నెం.2-35, ధ్వజస్థంబాల వీధి, పాలంగి, ఉండ్రాజవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. వేరొక చిరునామా: శ్రీ వరదా అర్జునరావు, తండ్రి: శ్రీ వరదా నాగేశ్వరరావు, డి.నెం.3-40, ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, శ్రీనిధి హైట్, ధ్వజస్థంబాల వీధి, పాలంగి, ఉండ్రాజవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. డిమాండ్ నోటీసు తేది:25-10-2023

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.24-10-2023 నాటికి రూ.21,91,040/- + తేది.25.10.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.06-03-2026 నాటికి రూ.29,91,915/- + తేది.07.03.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

తేది.27.05.2022న తణుకు ఎస్ఆర్ఓ, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ వద్ద రిజిష్టరు కాబడిన సేల్ డీడ్ నెం.4032/2022 ప్రకారం శ్రీ వరదా అర్జునరావు, తండ్రి : శ్రీ వరదా నాగేశ్వరరావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: ఎ-షెడ్యూలు ఆస్తి: పశ్చిమగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, పాలంగి గ్రామ పంచాయితీ ఏరియా, పాలంగి గ్రామ ఆర్.ఎస్.నెం.42/ఎ, తీసివేయబడిన డి.నెం.3-40 లోని 330 చ॥గ॥ల మొత్తంలో 33 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు: తూర్పు: వెలిచేటి శ్రీనివాసరావు మరియు ఇతరుల ఆస్తులు - 43.03 అ॥లు, దక్షిణం: మానేపల్లి వరలక్ష్మి గారి ఆస్తి - 69.03 అ॥లు, పడమర : పంచాయితీ రోడ్డు - 42.09 అ॥లు, ఉత్తరం : జాయింట్ లేన్ - 69.03 అ॥లు., బి-షెడ్యూలు ఆస్తి: "శ్రీనిధి హైట్" అను పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ 2వ అంతస్తు నందు 1083 చ॥అ॥ల విస్తీర్ణంతో, కామన్ ఏరియా, కార్ & స్కూటర్ పార్కింగ్‌తో సహా గల రెండు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్ నెం.201. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : లిఫ్ట్, మెట్లు, కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.20,00,000/- ధరావత్తు : రూ.2,00,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 30-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-03-2026 నుండి 29-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

తేది:06-03-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: డి.నెం.20-23-8, రాజమండ్రి-533104. ఫోన్ : 0883-2475691

అనుబంధం - 16

ఇ-వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరా & స్థిరాస్తుల అమ్మకము)

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఆర్యాపురం, రాజమండ్రి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం ఈ క్రింది ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలను వసూలు చేయడానికి క్రింద పేర్కొన్న సందర్భాలలో ఛార్జ్ చేయబడిన ఆస్తి/ల యొక్క ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 ప్రకారం) "ఎక్కడ ఉందో అలాగే ఉన్నది" మరియు "ఏది ఉన్నదో అదే విధంగా" పద్ధతిలో తేది.26-03-2026 విక్రయించబడుతుందని మరియు ఇక్కడ పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయబడింది. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), బకాయి మొత్తం, స్థిరాస్తి వివరములు మరియు ఋణభారములు, స్వాధీనత విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: బెజవాడ సురేష్ (టిజి-1139), తండ్రి: బి.రంగారావు, డి.నెం.6-2-6/2, మసీదు సెంటర్, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా., ఆం.ప్ర.
బకాయి మొత్తం : తేది.31.10.2023 నాటికి చెల్లించవలసిన బకాయి MORT లోన్ ఖాతా నెం.423కు చెంది రూ.11,89,083/- (అక్షరాల పదకొండు లక్షల ఎనభై తొమ్మిది వేల ఎనఎభై మూడు రూపాయలు మాత్రమే) మరియు తేది.01-11-2023 నుండి జమకూడు తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా.
బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్: ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, తాడేపల్లిగూడెం బ్రాంచ్
స్థిరాస్తుల వివరములు: తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో, పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.8128, ప్రస్తుత వార్డు నెం.